కొల్లూరు కేంద్రంలో లారీలు లేక కల్లంలో పేరుకుపోయిన ధాన్యం



## గన్నీబ్యాగుల కొరతతో పడిగాపులు

- లింగంపల్లి, కొల్లూరుకు లారీలు రాక నిలిచిన ధాన్యం

నవాబ్‌పేట, మే 11: మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ఉత్సవ విగ్రహంలా కన్పిస్తోంది. అక్కడ గన్నీ బ్యాగుల కోసం అన్న దాతలు ప్రతినిత్యం కేంద్రానికి రావడం.. వెనుదిరిగి పోవడం పరి పాటిగా మారింది. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఎనిమిది రోజుల కిందట ధాన్యం కొను గోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రారంభం రోజున 5వేల గన్నీ బ్యాగులు వస్తే ఒకటే రోజు రైతులు బ్యాగులు తీసుకెళ్లి ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసు కొచ్చారు. ఇక అప్పటి నుంచి గన్నీ బ్యాగులు రాలేవు. నవా బ్‌పేట, దాయపంతులపల్లి, యన్మన్‌గండ్ల, రుక్కంపల్లి తదితర గ్రామాల రైతులు ఈ కేంద్రంలోనే ధాన్యం విక్రయిం చాల్సి ఉంది. గన్నీ బ్యాగులు రాక పోవడంతో రైతులు ధాన్యాన్ని కల్లాలు, పొలాల్లోనే కుప్పలుగా పోసి బ్యాగుల కోసం వస్తే కేంద్రం నిర్వహించే మహిళా సంఘం సభ్యులు బస్తాలు రాలేవని చెప్పడంతో ఎంతో నిరాశతో వెనుదిరి గిపోతున్నారు. అలాగే లింగంపల్లి, కొల్లూరు, చౌడూ ర్‌లో కొనుగోలు చేసిన ధాన్యం లిఫ్ట్ చేయక పోవడంతో ధాన్యం కేంద్రాల్లోనే పేరుకుపో యింది. ధాన్యం లిఫ్ట్ చేసేందుకు లారీలు రాక పోవడంతో కొను గోలు చేసిన ధాన్యం ఇక్కడే ఉంటుందని కేంద్రాల నిర్వాహకులు చెబుతున్నారు. ఇతర డీసీఎంలు, ట్రాక్టర్లలో తీసుకెళ్తే తమకు మిల్లర్ల వద్ద సమస్యలు వస్తున్నాయని ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఏపీఎం జీవరత్నంను వివరణ కోరగా.. నవా బ్‌పేట కేంద్రానికి వచ్చిన 5వేల బ్యాగులు రైతులకు ఇచ్చేశామని, త్వరలోనే బ్యాగులు తెప్పిస్తామన్నారు. లారీల కొరత విషయమై రెండు రోజుల కిందట అదనపు కలెక్టర్ మో హన్‌రావుకు వివరించామని చెప్పారు. కొన్ని గ్రామాలకు లారీలు వచ్చాయని, మరి కొన్ని గ్రామాలకు త్వరలోనే పంపిస్తామని చెప్పారు.



దొడగుంటపల్లిలో వృద్ధురాలితో ఆప్యాయంగా మాట్లాడుతున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

## సారూ.. మీరుండగానే బాగుండే!

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డితో వృద్ధురాలి ఆవేదన

పెద్దమందడి, మే 11: అయ్యా సారు మీరు, మీ రాజ్యం ఉన్నప్పుడే బాగుండే అంటూ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి చూసి ఓ వృద్ధురాలి నోటినుంచి పలు ఆసక్తికరమైన మాటలు వచ్చాయి. పెద్దమందడి మండలంలోని దొడగుంటప ల్లిలో ఆదివారం నిర్వహిస్తున్న బీరప్ప పండుగ సందర్భంగా యాదవుల ఆహ్వానం మేరకు పండుగకు వచ్చిన మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి పూజా కార్య క్రమంలో పాల్గొని మహి ళలను పలకరిస్తుండగా ఆ పండుగకు వచ్చిన పామిరెడ్డిప ల్లికి చెందిన మల్లమ్మ నిరంజన్‌రెడ్డిని చూసి మీరుండంగానే మాలాంటి వారికి, అందరికి ఎంతో బాగుండే.. అనడంతో ఆయన ఆ వృద్ధురా లిని అప్యాయతతో పలకరించి మాట్లా డాడు మోస పోయి గోస పడుతున్నామని, మళ్లీ మీ రాజ్యమే రావాలని ఆ వృద్ధురాలు అనడంతో ఆ సన్ని వేశాన్ని పలువురు తిల కించారు.




## అంబులెన్స్ ట్రాక్టర్ ఢీ

- ఒకరికి గాయాలు

మల్దకల్, మే 11: గద్వాల నుంచి 108 వాహనం అయిజకు వెళ్తుండగా.. ఆదే సమయంలో సద్దలోనిప ల్లికి చెందిన దామోదరాచారి ట్రాక్టర్ గ్రామం నుంచి గద్వాలకు వెళ్తుండగా రెండు వాహనాలు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదలో అంబులెన్స్ డ్రైవర్ శ్రీనివాసులుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే గద్వాల దవాఖానకు తర లించారు.

# అన్నదాతల అరిగోస!

- అడుగడుగునా ఆటంకాలు
- వానలొస్తే రైతులకు గండం
- తాలు, తరుగంటూ వేధింపులు
- ఇలాగైతే నెల గడచినా కష్టమే..
- వనపర్తిలో కొనుగోళ్ల ప్రక్రియ డీలా

వనపర్తి, మే 11 (నమస్తే తెలంగాణ): యాసంగి వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ రైస్ మిల్లర్ల కొర్రీలతో వెనక్కి.. ముందుకు సాగుతుంది. గతంలో ఎప్పుడూ లేనంతగా యాసం గిలో ధాన్యం విక్రయాలు రైతులకు ముచ్చెమటలను పట్టిస్తున్నాయి. చూస్తుండగానే కొను గోళ్లప్రక్రియ నెల రోజులకు ఇంచుమించు చేరింది. ఇలాగే సాగితే మరోనెల గడిచినా ఈ ప్రక్రియ ముగిసేలా లేదు. వెరసి అకాల వర్షాలతో పాటు మరో పక్షం రోజులు గడిస్తే.. వేసవి ముగిసి తొలి వ్యవ సాయ పనుల్లోకి వెళ్లేం దుకు అన్నదాతలు సిద్ధం కావాల్సి ఉంది. ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా కొను గోళ్లు రెండు అడుగులు ముందుకు.. నాలుగు అడుగులు వెనక్కి అన్నట్లు సాగుతుండడం మరిన్ని సమస్యలకు దారితీస్తుంది.

జిల్లాలో యాసంగి వడ్లు పండిన సంతోషం రైతులకు ఏమాత్రం మిగలడం లేదు. 'అమ్మబోతే అడవి.. కొనబోతే కొరివి' అన్నట్లు పాత సామెతను అన్నదాతలు గుర్తు చేసుకుం టున్నారు. పండించిన ధాన్యం అమ్ముకోవాలంటే.. ధర్నాలు చేయాల్సి వస్తుంది. పదేళ్లుగా నడుస్తున్న వ్యవస్థను కాదని కొత్త పద్ధతులను అధికారులు చేపడ తాయుంటే రైతాంగం ససేమిరా అంటుంది. జిల్లాలో 371 సెంటర్ల ద్వారా ధాన్యం కొను గోలు చేస్తున్నారు. ఒక రోజు పని జరిగితే.. మరో రెండు రోజులు పని బంద్ అన్నట్లుగా ప్రక్రియ సాగుతుంది. నెలరో జులుగా చిన్నంబావి మండలం వెలుగొండలో ధాన్యం కొనుగోలు చేప ట్టక పోవడంతో రైతులు రోడ్డెక్కి ధర్నాకు దిగారు. దీన్ని బట్టి జిల్లాలో కొనుగోళ్ల ప్రక్రియ ఎలా సాగుతుందో అర్థమ వుతుంది.

### తాలు పేరుతో దోపిడీ

వరి కొను గోళ్లలో ప్రధానంగా తాలు సమస్యను మిల్లర్లు లేవ నెత్తుతున్నారు. ఇప్పటికే 40 కేజీల ధాన్యం బస్తాకు 41.200 కేజీల తూకం వేస్తున్నారు. సంచి తూకం కేవలం 300నుంచి 400 గ్రాముల్లోపే ఉంటుంది. ఇదిపోనూ మరో 800 గ్రాములు ప్రతి 40 కేజీల బస్తాకు అదనంగా ఉంటుంది. అక్కడికి సరి పోని మిల్లర్లు ఇంకో కేజీ పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. వడ్లతో లారీ వెళితే.. అక్కడ సతా యిస్తున్నారు. సంచులు దింపుకోమని వడ్లలో తాలు ఉందని, మట్టి పెడ్డలు ఉన్నా యంటూ ఇబ్బం దులకు గురి చేస్తున్నారు. జిల్లాలోని ఒకటి రెండు మినహా మెజార్టీ మిల్లుల్లో ఇదే తరహా దోపిడీకి తెర లేపారు. వడ్ల సంచుల లోడ్‌తో వెళ్లిన లారీని రెండు, మూడు రో జులు నిలిపి బేరం పెట్టి పది, ఇరవై క్వింటాళ్ల మోతాదులో ఒక్కొక్క లారీకి తరుగు పేరుతో మిల్లర్లు అందినకాడికి దండుకుం టున్నారు.

### డీలా పడిన కొనుగోళ్లు

జిల్లాలో యాసంగి కొనుగోళ్ల ప్రక్రియ డీలా పడింది. ఇందుకు కారణాలనేకం ఉన్నాయి. మిల్లర్లు, హమా లీలు, గన్నీ బ్యాగులు, గోడౌన్లు, ట్రాన్స్ పోర్టు లాంటివన్ని కొను గోళ్లే చుట్టూ తిరుగుతున్నాయి. ఇవన్నీ సవ్యంగా ఉంటేనే తూకాలు సాఫీగా జరు గుతాయి. సెంటర్లలో వేలాది బస్తాలు తూకాలకు సిద్ధంగా ఉంటే, ఒకటి, రెండు లారీల వడ్లు కొనుగోలు చేసి నిలిపివేస్తున్నారు. వెళ్లిన లారీల సంచులు దించక పోవడంతో సమస్య మొదటికి వస్తున్నది. మరి కొన్ని చోట్ల తూకం వేసిన బస్తాలను ఎత్తక పోవడం వంటివి ఉన్నాయి. ధాన్యం తరలింపు టెండర్లు తీసుకున్న కాంట్రాక్టర్లు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోప ణలు వెలువడుతున్నాయి. మొదటి కాంట్రాక్టర్ మళ్లీ ఓ రైస్‌మిల్ యజమానికి సబ్ కాంట్రాక్ట్ అప్పగించడంతో ధాన్యం సరఫరాలో అనేక లొసు గులు జరు గుతున్నట్లు తెలుస్తుంది. నా మిల్లు, నా లారీలు, నా ఇష్టం అన్న ట్లుగా రైతులను ఇబ్బం దులకు గురి చేస్తున్నట్లు ప్రచారం జరు గుతుంది. ఈ క్రమంలో జిల్లాలో కొనుగోళ్ల ప్రక్రియ పూర్తిగా డీలా పడి ఎప్పటికి పూర్తవుతుందో తెలియని అగమ్య గోచరాన్ని తలపిస్తుంది.

### వర్షాలొస్తే తడవాల్సిందే..

అకాల వర్షాలతో అతలాకుతలమవుతున్న రైతులు ధాన్యం అమ్ముకు నే దుకు వర్షాకాలం వస్తుందేమో అన్న సందేహాలను వెల్లడిస్తున్నారు. మే నెల ముగిస్తే.. జూన్‌లో వర్షాలు రావడం సాధారణం. సెంటర్లలో రైతులకు ఎలాంటి వసతులు లేకుండా నరకం చూపిస్తున్న నిర్వాహకులు ఏకంగా కొను గోళ్ల ప్రక్రియను నత్తనడకన సాగిస్తున్నారు. జిల్లాలో భారీ ఎత్తున పండిన ధాన్యాన్ని మిల్లర్లు, కొందరు అధికారులు అందినకాడికి కాజేయాలన్న ఉద్దేశం తోనే కొనుగో ళ్లను డీలా చేస్తున్నారన్న విమర్శలు వెలువ డుతున్నాయి. డీలా చేయడంతో రైతులు తూకాలను పెద్దగా పట్టించుకోరని, తరుగు పేరుతో మరిన్ని క్వింటాళ్లు తీసుకు నేందుకు వీల వుతుందన్న ఎత్తులతోనే డీలా పడ గొట్టారని చెబుతున్నారు. సెంటర్లలో కనీసం రైతులకు ఒక్క కవర్ కూడా ఇవ్వడం లేదు. వర్షాలకు రైతులే సొంతంగా కవర్లను ఏర్పాటు చేసుకున్నారు. వర్షాల సీజన్ వచ్చే నాటికైనా కొను గోళ్లను పూర్తి చేస్తారా లేదా అన్న అనుమానాలను వ్యక్తపరుస్తున్నారు.



గోపాల్‌పేట మండలం బుద్ధారం గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యం



ఈ ఫొటోలో చూస్తున్న రైతు పేరు వెంకట్‌రెడ్డి. ఇతని ఊరు దొడ గుంటపల్లి, పెద్దమందడి మండలం. 25రోజుల కిందట వరి చేను కోసి 14 ట్రాక్టర్ల వడ్లను సెంటర్‌కు తెచ్చిండు. ఈ రోజు..రేపంటూ కాలం గడుస్తుంది తప్పా.. వడ్లు తూకాలు కావడం లేదు. సమస్య ఏంటో.. ఎక్కడుందో ఆ రైతుకు మాత్రం అర్థం కావడం లేదు. పొద్దస్త మానం వడ్లు తూకం వేస్తారని ఎదురు చూడటం.. రాత్రయితే కాపలా కాసుకోవడం రైతు వంతైంది. ఇలా రెంటికి చెడ్డ రేవడిలా రైతు పరిస్థితి కొను గోలు కేంద్రాల్లో కొట్టుమిట్టాడుతున్నది. అధికారుల దృష్టికి తీసు కెళ్లినా తగిన న్యాయం జరు గుతుందన్న నమ్మకం కూడా రైతులకు కని పించడం లేదు. ఇలా ఈ ఒక్క రాములయ్యే కాదు.. జిల్లాలోని 371 సెంటర్లలో ఎందరో రాములయ్యలు కొను గోలులో ఇబ్బం దులు పడుతున్నారు.

## రాష్ట్రస్థాయి ర్యాంకులతో వాగ్దేవి జయకేతనం

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, మే 11: ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఎప్‌సెట్ ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులతో విజయకేతనం ఎగుర వేశారని ఆ కళాశాల కరస్పాం డెంట్ విజేత వెంకట్‌రెడ్డి తెలిపారు. ఆదివారం కళా శాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ర్యాంకర్లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లా డుతూ.. రాష్ట్రస్థాయిలో సాయి దీపిక 741వ ర్యాంక్, జువేరియా-1279, రబ్షా-2191, తబ్రీజ్-3483, శ్రీహరి-5223, నూరిన్-5486, రాజేశ్వరీ-5627, ప్రియాంక-7052, వైష్ణవి-7162, సీమ-8353, నవనీ త్ కుమా ర్‌గౌడ్-8391, పవ న్ కళ్యాన్-8613, అనుష్క-8638, అబేదా-8684, మౌనిక-8730, జ్ఞానేశ్వర్-9468, యమునా-9573 ర్యాంకుతోపాటు 15వేలలోపు ర్యాంకులు 22 మంది విద్యార్థులు, 20వేలలోపు ర్యాంకులు 29 మంది విద్యార్థులు సాధిం చారని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గీతాదేవి, ఐఐటీ నీట్ అకాడమీ ఇన్‌చార్జి పావనిరెడ్డి, ఎంసెట్ ఇన్‌ఛార్జి షాకీర్, యాజమాన్య సభ్యులు రాఘవేంద్రారావు, కోట్ల శివకుమార్, నాగేందర్, అధ్యాపకులు, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.



ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులతో విజేత వెంకట్‌రెడ్డి, తదితరులు

## 'ఇందిరమ్మా' నీకిది తగునా?

- రేకుల షెడ్డులో జీవనం.. మంజూరు కాని ఇల్లు
- అధికారులు, నాయకుల నిర్లక్ష్యం కుటుంబానికి శాపం

మానవపాడు, మే 11: నిలువ నీడ లేదు.. రెక్కాడితేగాని డొక్కాడని కు టుంబం. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నది. మానవపాడు మండలంలోని పల్లెపా డుకు చెందిన రాముడు, సువేరమ్మకు ఐదుగురు సంతానం. అందరూ ఆడపిల్లలే. ఉండ డానికి ఇల్లు లేదు. చిన్న పాటి రేకుల షెడ్డులో ఆడ పిల్లలతో కలసి జీవనం సాగిస్తున్నారు. చాలీచాలని స్థితిలో జీవిస్తూ ఐ దుగరు పిల్లలను చదివిస్తున్నాడు. కాంగ్రెస్ సర్కారు నిరుపేదలకు ఇందిరమ్మ గృహం మంజూరు చేస్తుందని దర ఖాస్తు చేసుకుంటే ఇక్కడున్న రాజకీయ నాయకులు, మండల స్థాయి అధికారుల నిర్లక్ష్యంతో ఇందిరమ్మ గృహం మంజూరు కాలేదని, నా పరిస్థితిని నేరుగా పరిశీలిం చైనా ఇల్లు మంజూరు చేయాలని కోరుతున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఆదుకుం టుందన్న నమ్మకంతో దర ఖాస్తు చేసుకుంటే చేదు అను భవం మిగిలిందని వా పోతున్నాడు. ఐదుగురు అమ్మాయిలతో జీవనం చేస్తున్నా అధికారులకు కని పి చదా అని ఆరో పిస్తున్నాడు. ఇండ్లు ఉన్న వా రికి మాత్రమే ఒకటి నుంచి మూడు మం జూరు చేశారని, మాలాంటి పేదలు వారికి కనిపించరా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎంపిక చేసిన జాబితాను మాత్రమే అధికారులు ఫైనల్ చేస్తున్నారని.. అసలైన నిరుపేదలకు న్యాయం చేకూరడంలేదని వాపోయారు. ఇల్లులేక కిరాయి ఇంట్లో ఉన్న వారికి ఇల్లు మం జూరు చేయడంలేదని.. గుడిసెల్లో ఉన్న వారికి మాత్రమే ఇల్లు మంజూరు చేస్తామని చెబుతున్న అధికారులకు మేము పూరిగుడిసెలో ఉంటున్నది కనిపిం చడం లేదా.. ప్రభుత్వం స్పందించి నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోతున్నారుకోతున్నారు.



ఐదుగురు సంతానంతో పూరి గిడిసెలో నివసిస్తున్న రాముడు కుటుంబం




## ఎప్ సెట్‌లో 'రిషి' విజయకేతనం



ఉత్తమ ర్యాంకులు సాధించిన రిషి విద్యార్థులతో అకాడమిక్ చీఫ్ అడ్వైజర్ వెంకటయ్య

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, మే 11: ఈఏపీ సెట్ ఫలితాల్లో రిషి జూనియర్ కళా శాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి పాల ముకు జిల్లా విద్యా ఖ్యాతిని సగర్వంగా నిలిపారని ఆ కళా శాల చైర్‌పర్సన్ చంద్రకళ వెంకట్, అకాడమిక్ చీఫ్ అడ్వైజర్ వెంకటయ్య తెలిపారు. ఆదివారం కళా శాలలో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధిం చారని తెలిపారు. ఈఏపీసెట్(అగ్రికల్చర్)లో స్వర్ణకుమారి 73వ ర్యాంకు, హఫ్స ఫాతిమా 604వ ర్యాంకు, జ్యోతిక 634వ ర్యాంకు, సిరి 859వ ర్యాంకుతో పాటు 5వేలలోపు ర్యాంకులు 25మంది విద్యార్థులు సాధించారన్నారు. ఇంజినీరిం గ్‌లో ప్రణీత్‌కు మార్1521వ ర్యాంకు, అహ్మద్ ఇస్రార్ మునావర్ 1726వ ర్యాంకు తో పాటు పదివేల లోపు ర్యాంకులు 37మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. కార్యక్రమంలో అకాడమిక్ డీన్ లక్ష్మారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డీన్ భూపా ల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రసన్నకుమారి, రాఘవేంద్రరావు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో ఇద్దరు దుర్మరణం

జడ్చర్లటౌన్, మే 11 : ఓ వ్యవసాయ పొలంలో విద్యుత్ స్తంభం పాతేందుకు వెళ్లి విద్యుత్ ఘాతంతో ఇద్దరు దుర్మరణం పాలైన ఘటన ఆదివారం జడ్చర్లలో చోటుచేసుకున్నది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. జడ్చర్ల మండలంలోని దేవునిగుట్టతండా గ్రామ పంచాయతీ శివారులోని ఓ వ్యవసాయ పొలంలో విద్యుత్ స్తంభం పాతేందుకు కావేరమ్మపేటకు చెందిన ఆంజనేయు లు(35), బండ మీదిపల్లి గ్రామానికి చెందిన మనీశ్‌కుమార్ (24) వెళ్లారు. విద్యుత్‌స్తంభం పాతేం దుకు గానూ డ్రిల్లింగ్ మిషన్ ట్రాక్టర్‌తో గుంత తీసే క్రమంలో పొలం పై నుంచి వెళ్తున్న 11 కేవీ విద్యు త్‌తీగలు తగిలి డ్రిల్లింగ్ మిషన్ ట్రాక్టర్‌కు కరెంటు సర ఫరా కావటంతో ఒక్కసారిగా ట్రాక్టర్ డ్రైవర్ మనీష్‌కు మరో, పక్కనే ఉన్న ఆంజనేయులుకు విద్యు దాఘాతంతో అక్కడిక్కడే మృతి చెందారు. ఈ విషయాన్ని గుర్తించి స్థానికులు వెంటనే పోలీసులకు సమాచార మిచ్చారు. జడ్చర్ల సీఐ కమలాకర్ ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను జడ్చర్ల ప్రభుత్వ దవాఖానలోని మార్చురీకి తర లిం చారు. మృతుల కుటుం బ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడిం చారు.

## సృష్టికి మూలం అమ్మ



పెబ్బేరు, మే 11: మానవ సృష్టికి మూలం అమ్మ.. అని పెబ్బేరు మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ అక్కమ్మ అన్నారు. ఆదివారం మదర్స్‌డే సందర్భంగా స్థానిక బస్టాండ్‌లోని మహిళా ప్రయాణికులను ఆమె ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అమ్మ లేక పోతే జననం, గమనం లేదని చెప్పారు. మాతృమూర్తిని గౌరవిం చాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. స్త్రీలను గౌరవించడం మన బాధ్యతన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంక టేశ్‌సాగర్, సురేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా ప్రయాణికులను సన్మానిస్తున్న పెబ్బేరు మాజీ కౌన్సిలర్ అక్కమ్మ